

రైలు దుప్పట్లు నెలకోసారే వాషింగ్!

› 12


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

బుధవారం WEDNESDAY 23.10.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+ 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 118 ‖ వెల (Price) రూ.6.50 | సప్తమి

బుధవారం, సూర్యోదయం: 6-11, సూర్యాస్తమయం: 5-49. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి రాత్రి 1-19 వరకు. నక్షత్రం: పునర్వసు పూర్తి. వర్జ్యం: సాయంత్రం 5-58 నుంచి రాత్రి 7-36 వరకు. రాహుకాలం: పగలు 12-00 నుంచి పగలు 1-27 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 11-37 నుంచి పగలు 12-23 వరకు. అమృతకాలం: రాత్రి 3-47 నుంచి తెల్లవారుజామున 5-26 వరకు. స్వాతి కార్తె రాతి 12-42 గంటలకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## ఆర్థిక నిర్వహణ అ'ద్వితీయం'

- రుణాలు, వనరుల నిర్వహణలో రెండో స్థానం
- గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రాలు వెనక్కి
- 2014-2023 మధ్య తెలంగాణ రికార్డు స్థాయి వృద్ధి
- 'ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీ' ఆర్థిక సూచీలో వెల్లడి
- పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రబల ఆర్థికశక్తిగా రాష్ట్రం


› 2

## దేశానికే అన్నం గిన్నె

- 168 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ అగ్రస్థానం
- తర్వాతి స్థానాల్లో యూపీ, బెంగాల్, పంజాబ్: కేంద్రం వెల్లడి
- కేసీఆర్ పథకాలతో దేశ వ్యవసాయ రంగంపై తెలంగాణ ముద్ర
- భారీగా పెరిగిన వరి సాగు విస్తీర్ణం.. ఐదేండ్లుగా రికార్డుల మీద రికార్డులు

› 2

**ఎట్లుండె తెలంగాణ ఎట్లయిపాయె!**



కేసీఆర్ పాలనలో తెలంగాణ బంగారు తునక అయ్యింది. ఇక్కడ ఎకరం కొనాలంటే ఆంధ్రాలో పదెకరాలు అమ్ముకోవాలని పొరుగురాష్ట్రాలే ఆశ్చర్యపోయిన సందర్భాలు కోకొల్లలు. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదిగింది. భూమి విలువ పెరిగింది. కానీ గత పది నెలల్లో రియల్టీ రంగం నేలకరుచుకుపోయింది. స్థలాలు కొనేవారు, అమ్మేవారు లేరు. ప్రాజెక్టులు ఆగిపోయాయి. ఆదాయం పడిపోయింది.

సమైక్య ఏలుబడిలో పడావుపడిన తెలంగాణ.. పదేండ్లలో అన్నపూర్ణగా ఎదిగింది. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచింది. ఇక్కడి సాగు విధానాలు, రైతు పథకాలు దేశానికే మాడల్‌గా నిలిచాయి. మరి నేడు!? విత్తనాల కోసం క్యూలు, ఎరువుల కోసం ఎదురుచూపులు! భరోసా లేదు.. బీమా అందదు.. రుణమాఫీ పూర్తికాదు! పంట పోతే పరిహారం రాదు, దిగుబడి వస్తే కొనే దిక్కులేదు!

కేసీఆర్ ప్రభుత్వ విధానాలు, ఆర్థిక క్రమశిక్షణ, వనరుల సద్వినియోగంతో సుసంపన్న రాష్ట్రంగా ఎదిగింది. జీడీపీ వృద్ధిరేటులో దేశంలోనే టాప్‌లో నిలిచింది. మరి ఇప్పుడు? కాంగ్రెస్ పాలనలో వృద్ధి మందగించింది. పైగా 75వేల కోట్ల అప్పు చేసిన సర్కార్.. బకాయిలు చెల్లించింది లేదు. కొత్త ప్రాజెక్టు చేపట్టింది లేదు.

# కేసీఆర్ దూరదృష్టి.. తెలంగాణ పరిపుష్టి

## అద్భుత క్రమశిక్షణతో ఆర్థిక నిర్వహణ.. సూచీల్లో రాష్ట్రం అగ్రభాగాన



- ఈపీడబ్ల్యూ తాజా ఇష్యూలో వాస్తవాలు
- కేసీఆర్ సమర్థపాలనకు పక్కా సాక్ష్యాలు
- ఈపీడబ్ల్యూ నివేదికను షేర్ చేసిన కేటీఆర్
- కాంగ్రెస్ దివాలాకోరుతనంపై మండిపాటు
- తప్పుడు ప్రచారంపై క్షమాపణకు డిమాండ్
- ఆర్థిక వ్యవస్థను నాశనం చేయొద్దని హితవు

హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ): కేసీఆర్ పదేండ్ల పాలనలో తెలంగాణ తిరుగులేని ఆర్థిక శక్తిగా అవతరించిందన్న విషయం మరోమారు స్పష్టమైంది. జీఎస్‌డీపీ, ఓన్ ట్యాక్స్ రెవెన్యూ, తలసరి ఆదాయం, విద్యుత్తు వినియోగం, వ్యవసాయ ఉత్పత్తులు ఇలా ప్రతి రంగంలో తెలంగాణను కేసీఆర్ అగ్రభాగాన నిలిపారన్న విషయం సాక్ష్యాధారాలతో నిరూపితమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందంటూ కాంగ్రెస్ చేస్తున్నవి దివాలాకోరు ఆరోపణలేనని స్పష్టమైంది. ప్రఖ్యాత 'ఎకనమిక్ అండ్ పొలిటికల్' వీక్లీ (ఈపీడబ్ల్యూ) 'ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, అప్పుల నిర్వహణ, రిసోర్స్‌మేనేజ్‌మెంట్ ఇండెక్స్ సూచీలను వెల్లడించింది. ఇందులో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. ఆర్థిక నిర్వహణలో 2014-15 › 2వ పేజీలో





సస్పెన్షన్లను నిరసిస్తూ మంగళవారం రాత్రి వ్యవసాయ కమిషనర్ కార్యాలయం వద్ద ఏఈవోలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఉద్యోగులు వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించగా, తీసుకోకుండానే కారెక్కి వెళ్లిపోతున్న వ్యవసాయశాఖ కమిషనర్ బీ గోపి.

# ఏఈవోలపై వేటు

## 165 మందిని సస్పెండ్ చేస్తూ సర్కారు ఆదేశం

- తీవ్ర చర్యలకు దిగిన రాష్ట్ర వ్యవసాయ శాఖ
- డిజిటల్ క్రాప్ సర్వే చేయకపోవడంతో చర్యలు
- రైతుబీమాను సాకుగా చూపుతూ ఉత్తర్వులు
- మూకుమ్మడి సస్పెన్షన్లపై ఏఈవోల తీవ్ర ఆగ్రహం
- ప్రభుత్వ వేధింపులపై పోరాడుతామని హెచ్చరిక
- డిజిటల్ క్రాప్ సర్వే చేసే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- నేటి నుంచి సెలవుల్లోకి 2,600 మంది ఏఈవోలు

**ఉద్యోగులను భయపెట్టేందుకేనా?**

కేంద్రం రుద్దిన డిజిటల్ క్రాప్ సర్వే చేయలేమంటూ ఏఈవోలు కొద్దిరోజులుగా ఆందోళన చేస్తున్నారు. అయితే అకస్మాత్తుగా మంగళవారం మధ్యాహ్నం రేవంత్ ప్రభుత్వం వారిపై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ టైమింగ్ వెనక ఒక మర్మం దాగిఉన్నది. అదేమిటంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ తమ డిమాండ్ల సాధన కోసం మంగళవారం ఉదయం తమ కార్యాచరణను ప్రకటించింది. ఇది జరిగిన కొన్ని గంటలకే ఏఈవోలపై వేటు వేయడం, ప్రతి రోజూ వందల సంఖ్యలో సస్పెన్షన్లు చేయాలని నిర్ణయించడం మిగతా ఉద్యోగులను, ఉద్యోగ సంఘాలను బెదిరించి భయపెట్టడానికేనా?

హైదరాబాద్, అక్టోబర్ 22(నమస్తే తెలంగాణ): డిజిటల్ క్రాప్ సర్వే చేయని వ్యవసాయ విస్తరణ అధికారుల (ఏఈవో)పై వ్యవసాయ శాఖ కక్షసాధింపు చర్యలకు దిగింది. తమ మాట వినడంలేదనే కోపంతో రైతుబీమాలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న కారణం చూపుతూ తాత్కాలికంగా విధుల నుంచి తొలగించింది. మంగళవారం ఒక్కరోజే 165 మంది ఏఈవోలను సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. ఉదయం › 7వ పేజీలో

## కాంగ్రెస్ సర్కారుపై ఉద్యోగుల జంగ్ సైరన్

- 28 నుంచి జనవరి 30 వరకు పోరు
- ఉద్యోగ జేఏసీ కార్యాచరణ ప్రకటన
- జనవరిలోగా 50 అంశాలను పరిష్కరించాలని అల్టిమేటం
- ఆ తర్వాత పెన్‌డౌన్‌కు సన్నాహాలు

› 11

## భార్యల ధర్నా.. భర్తల సస్పెన్షన్

**12వ బెటాలియన్‌లో 20 మంది కానిస్టేబుళ్లపై వేటు**

వన్‌స్టేట్ వన్ పోలీస్ కోసం కుటుంబాల ఆందోళనే కారణం › 7

## అంబేద్కర్‌కు అడ్డుగోడ!

- ట్యాంక్‌బండ్ విగ్రహం చుట్టూ ఏడడుగుల గోడ
- ఏండ్లుగా ఇక్కడే నిరసన తెలుపుతున్న పీడిత వర్గాలు
- ఆ ప్రశ్నించే గొంతులను నొక్కేయడానికే చక్రబంధం
- ప్రజా సంఘాల ఆగ్రహం.. అర్ధరాత్రి గోడ కూల్చివేత

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ): నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్న చందంగా ఉంది రేవంత్ సర్కార్ తీరు. ఓవైపు నిరుపేదల గూడు కూలుస్తూ.. వారి బతుకులను రోడ్డుపాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కోట్ల మంది భారతీయుల ఆరాధ్యుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహంతో చెలగాటమాడేందుకు ప్రయత్నిస్తున్నది. ట్యాంక్‌బండ్ వద్దనున్న › 2వ పేజీలో




హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గరకు ఎవరూ వెళ్లకుండా చుట్టూ ఏడడుగుల ఎత్తుతో గోడను నిర్మించిన రేవంత్ సర్కార్






## గురుకులంలో కరెంట్ షాక్

నలుగురు బాలికలకు తీవ్రగాయాలు › 11






# ఏది శాంతి? భద్రత ఎక్కడ?

**ఈ కాంగ్రెస్‌కు ఓ దండం.. ఇట్లాంటి పార్టీలో ఇక ఉండలేను: జీవన్‌రెడ్డి**

- ఇదేం పాలన? అసలు లా అండ్ ఆర్డర్ ఉన్నదా?
- ప్రాణహాని ఉన్నదన్నా పోలీసులు పట్టించుకోరా?
- కాంగ్రెసోళ్లను కాంగ్రెస్ పార్టీయే చంపుతున్నది
- నా అనుచరుడిని చంపిండ్రంటే నన్ను చంపినట్టే
- కేసులున్నోడితో పోలీసులకు స్నేహమేంది?
- పార్టీ ఫిరాయింపుల వల్లే కార్యకర్తల హత్యలు
- రాహుల్ చెప్తున్నదేంది? ఈ ఫిరాయింపులేంది?
- అధికారం కాదు.. నైతిక విలువలు ముఖ్యం
- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం.. మనస్తాపం
- హత్య జరిగిందని చెప్తే నాలుగ్గంటల తర్వాత వస్తావా? అంటూ విప్ లక్ష్మణ్‌పై మండిపాటు
- 40 ఏండ్ల సేవకు మంచి బహుమతి ఇచ్చిండ్రు
- ఫోన్ చేసిన టీపీసీసీ చీఫ్‌తో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



జగిత్యాలలో రోడ్డుపై బైఠాయించి, పోలీసులతో వాగ్వాదానికి దిగిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల, అక్టోబర్ 22, (నమస్తే తెలంగాణ) : ముఖ్యమంత్రి పార్టీ ఫిరాయింపులకు పాల్పడడం వల్లే గంగారెడ్డి లాంటి కార్యకర్తల హత్యలు జరుగుతున్నాయని కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి ఆగ్రహం, ఆవేదన వ్యక్తంచేశారు. తన అనుచరుడి హత్యను నిరసి స్తూ చేసిన ధర్నా అనంతరం › 11వ పేజీలో

# అదానీ తొండి.. ఉపాధికి గండి

- కులవృత్తుల మెడపై అదానీ కత్తి.. సిరిపురం చేనేతకు ఇక వలపోత
- ఉరితాళ్లుగా గౌడన్నల మోకులు.. మూలకు మత్స్యకారుల వలలు
- గొల్లకురుమల గోడు పట్టేదెవరికి?.. కంపెనీ పెట్టాక ఇచ్చేది 90 కొలువులే
- అథఃపాతాళానికి భూముల రేట్లు!... స్థానికులకు తీరని వేదన

ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటామని ప్రతిన › 10